తీగల సత్యనారాయణ విగ్రహావిష్కరణ

మహబూబాబాద్ రూరల్, జనవరి 25 : సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మహబూబాబాద్ పట్టణంలోని మూడుకొట్ల సెంటర్‌లో నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తీగల సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఎంపీ పోరిక బలరాంనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి ఆవిష్కరించారు. అంతకుముందు సీపీఐ శ్రేణులు కూరగాయల మార్కెట్ నుంచి మూడు కొట్ల సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ సీపీఐ తెలంగాణ సాయుధ పోరాటాల నుంచి అనేక ఉద్యమాలు చేస్తోందని, రజాకార్లపై ఉద్యమం నుంచి తెలంగాణ సాధన ఉద్యమం వరకు పోరాటాలు చేసిందని తెలిపారు. సీపీఐ నాయకులు చాడ వెంకట రెడ్డి, తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు, విజయ్‌సారథి, అజయ్‌సారథి, కట్టెబోయిన శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, పెరుగు కుమార్, నవీన్, వెంకన్న, శ్రావణ్ పాల్గొన్నారు.

మూడుకొట్ల సెంటర్‌లో సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ రామచంద్రూనాయక్, ఎంపీ, ఎమ్మెల్యేలు

మిర్చి పంట నష్ట పరిహారం ఇవ్వాలి

డోర్నకల్, జనవరి 25: మండలంలోని చిల్కోడు గ్రామంలో కృష్ణా ట్రేడర్స్ (ఫర్టిలైజర్) షాపును ఏడీఏ విజయ్‌చంద్ర శనివారం తనిఖీ చేశారు. ఇండోఫిల్ కంపెనీకి చెందిన ఎలెక్టో మందు కొని మిర్చి తోటకు పిచికారీ చేయగా పంట నష్టం పోయామని, ఈనెల 19న రైతులు షాపు ముందు ఆందోళన చేశారు. నకిలీ మందు అమ్మారంటూ ఆరోపించారు. దీంతో ఏడీఏ తనిఖీకి వచ్చారు. విషయం తెలుసుకున్న రైతులు చేరుకొని ఆయనతో వాగ్వాదానికి దిగారు. నష్టపోయిన మిర్చి పంట పరిశీలించి రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడీఏ మందు శాంపిల్ ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. నకిలీ మందు అని రిపోర్ట్ రావడంతో కృష్ణా ట్రేడర్స్ షాపు యజమాని, కంపెనీపై కేసు నమోదు చేసి షాపును సీజ్ చేస్తామని తెలిపారు. ఏవో మురళీమోహన్, ఏఈవో అవినాశ్ పాల్గొన్నారు.

ఏడీఏతో మాట్లాడుతున్న రైతులు

కాలనీల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 25 : మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీల్లో ప్రభుత్వం కనీస వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో రూ.8లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ శివారులో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, వెంటనే పైప్‌లైన్ వేయించి ప్రజలకు నీటిని అందించాలన్నారు. అంతర్గత రోడ్లు, డ్రెయినేజీలు, చెత్త సేకరణ చేయాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, రఘు, కిరణ్, గోపాల్, శ్రీను, నందులాల్, మురళి, సందీప్, రాంబాబు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

jobs Apply Now!

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

పట్టా పాస్‌బుక్ పోయినది

★ మడికొండ మల్లయ్య, తండ్రి: కనకయ్య, R/o గ్రా॥ పైడిపెల్లి, మం॥ పరకాల, జి॥ హనుమకొండ జిల్లా గారి పట్టా పాస్ బుక్ నెం. T22100060446 గలది ఇంటి వద్దనుండి పరకాల బస్టాండ్‌కు వెళుతున్న క్రమంలో పోయినది. దొరికినవారు సంప్ర: 7075567410
NTW-000

వృద్ధాశ్రమము

★ హన్మకొండ వడ్డెపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9848444020, 9110551507
NTW-326547

VEHICLES FOR SALE
HONDA ACTIVA 125CC/NEW/2022 TS24TR7591, HONDA UNICORN 160CC/NEW/2023 TS24H8267, BAJAJ PULSAR NS 200/NEW/2021 TS24F4142, BAJAJ PULSAR 150CC/NEW/2022 TS26G7649, TVS XL 100/NEW/2024 TG24TR0256
KANAKADURGA FINANCE LTD
Cell: 9100068945

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

PLOTS FOR SALE

★ Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

వంద పడకల ఆస్పత్రి పట్టణంలోనే నిర్మించాలి

- మడిపల్లికి తరలించడం సరికాదు
- రేవంత్‌రెడ్డికి ఇదే చివరి పదవి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- కౌన్సిల్ సభ్యులకు ఘనంగా వీడ్కోలు

తొర్రూరు, జనవరి 25: వంద పడకల ఆస్పత్రిని పట్టణ కేంద్రంలోనే నిర్మించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై కౌన్సిల్ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారుగా రూ.100కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. తొర్రూరు పట్టణానికి వన్నె తెచ్చే యతిరాజరావు పార్క్, ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్, మైనార్టీ హాస్టల్, మిషన్ భగీరథ కార్యాలయం, రోడ్లు, వీధిలైట్లు, ఎనిమిది తాగునీటి ట్యాంకులు నిర్మించామని వివరించారు. పట్టణంలోని 30 పడకల ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి రూ.36కోట్లను బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా పట్టణంలోని అన్నారం రోడ్డులో నిర్మించాలని ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. కానీ తనపై కక్ష సాధింపుతో వంద పడకల ఆస్పత్రిని తీసుకపోయి ఎక్కడో మడిపల్లి అడవిలో నిర్మించడం సరికాదన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా పట్టణంలో నిర్మించే వరకు కౌన్సిలర్లు, స్థానికులు పట్టు వదలొద్దని పిలుపునిచ్చారు.

మున్సిపల్ కౌన్సిలర్లకు సన్మానం చేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రేవంత్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలి

సీఎం రేవంత్ రెడ్డి దావోస్, అమెరికా పర్యటనల్లో వచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డికి ఇదే చివరి పదవి అని, ఆయనకు భవిష్యత్‌లో ఏ పదవి వచ్చేది లేదని, ఆయనకు అసలు మంత్రి కూడా అయ్యే అవకాశం కూడా లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యుడు పొనుగంటి సోమేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, శ్రీనివాస్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.ప్రదీప్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు, మనిరాజు, తుర్పటి రవి, శంకర్, జైసింగ్, ఎస్కే అంకూస్, కాలునాయక్, రాయేశెట్టి వెంకన్న, జాటోత్ స్వామి, భాస్కర్, సోమలింగం, డిష్ శ్రీనివాస్, ఏల్పుకొండ రమేశ్ పాల్గొన్నారు.

కౌన్సిలర్‌కు సన్మానం

మరిపెడ: పురపాలక సంఘం 11వ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు, సునీత దంపతులను ఎస్సీ కాలనీ యువకులు శనివారం ఘనంగా సన్మానించారు. కాలనీ యువకులు మాట్లాడుతూ వివాద రహితుడిగా, కాలనీ అభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డారని కొనియాడారు. మున్సిపల్ ఫ్రీడమ్ పార్క్, ఎస్సీ సబ్ ప్లాన్ నుంచి డ్రెయినేజీలు నిర్మాణం, సీసీ రోడ్స్ నిర్మించారని తెలిపారు. రమేశ్, శివ, గోలకొండ వెంకన్న, శ్రీరాములు, శ్రీకాంత్, గణేశ్, నాగయ్య పాల్గొన్నారు.

కౌన్సిలర్‌ను సన్మానిస్తున్న యువకులు

నర్సుపై చేయి చేసుకున్న డాక్టర్

గూడూరు, జనవరి 25 : నర్సుపై వైద్యురాలు చేయి చేసుకున్న ఘటన మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంబర్ (సీహెచ్‌సీ)లో శనివారం సాయంత్రం జరిగింది. విశ్వనీయ సమాచారం మేరకు.. ఓ పేషెంట్ కడుపులో నొప్పి ఉందని శనివారం సాయంత్రం దవాఖానకు వచ్చాడు. పైఅంతస్తులోని ఇన్‌వార్డులో నర్సులు ఉంటారని, అక్కడికి వెళ్లి వైద్యం పొందాలని పేషెంట్‌కు డాక్టర్ సూచించారు. దీంతో పేషెంట్ ఇన్‌వార్డుకు వెళ్లి నర్సుకు చెప్పగా డాక్టర్ వద్దకు వెళ్లి మందులు లేదా ఇంజక్షన్ రాయించుకొని వస్తేనే ట్రీట్‌మెంట్ చేస్తానని చెప్పి వైద్యురాలి వద్దకు పంపింది. దీంతో పేషెంట్ ట్రీట్‌మెంట్ చేయాలని కోరగా వైద్యురాలు ఇన్‌వార్డులోని నర్సుతో ఫోన్‌లో మాట్లాడింది. అనంతరం నర్సు ఉన్న ఇన్‌వార్డుకు వెళ్లి ట్రీట్‌మెంట్ కోసం తన వద్దకు పేషెంట్‌ను ఎందుకు పంపుతున్నావని ప్రశ్నించింది. ఈ క్రమంలో డాక్టర్, నర్సు మధ్య వాగ్వాదం పెరిగింది. చివరికి నర్సుపై డాక్టర్ చేయి చేసుకుంది. దీంతో మిగతా నర్సులు, వైద్యురాలికి మధ్య వాగ్వాదం త్రీవస్థాయిలో జరిగినట్లు తెలిసింది.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మరిపెడ/ దంతాలపల్లి, జనవరి 25: బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ శనివారం పరామర్శించారు. మరిపెడ మండలం చిల్లంచర్లకు చెందిన కోల వెంకన్న మృతిచెందగా భౌతిక కాయంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గాదే అశోక్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ధనంజయ, గోవర్ధన్‌రెడ్డి, కోల రామ్మూర్తి ఉన్నారు. కాగా, దంతాలపల్లి మండలం గున్నెపల్లికి చెందిన కొండ కౌసత్య, అల్లి శేషయ్యను మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నివాళులు అర్పించారు. కుమ్మరికుంట్లలో జూజ్జూరి ముత్తిలింగమ్మ, దాట్లలో రత్నాచార్యులు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లారెడ్డి, వేణు, వెంకన్న, వెంకట్‌రెడ్డి, కిశోర్‌కుమార్, వెంకన్న, వీరస్వామి, రామ్మూర్తి, అవిలయ్య, అంతయ్య, సురేష్ పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా

అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి

నెల్లికుదురు, జనవరి 25: గణతంత్ర వేడుకల్లో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ రాజు, ఎంపీడీవో బాలరాజు, మండల వ్యవ సాయ అధికారి యాస్మిన్, మండల వైద్యాధికారి శారదకు వినతిపత్రం అందజేశారు. జాతీయ మాలమహానాడు నాయకులు ఆరే ఐలయ్య పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో రూ.280కి యూరియా

- ప్రైవేట్‌లోనూ ధర పెంచి విక్రయం
- పట్టించుకోని అధికారులు

నర్సింహులపేట, జనవరి 25: యాసంగి సాగు కోసం యూరియా దొరక్కపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వ్యాపారులు యూరియా బస్తా రూ.300 నుంచి 320 చొప్పున అమ్ముతున్నారు. యూరియా బస్తా కావాలంటే ఏదైనా పురుగుల మందు కొనాలని లింకు పెడుతున్నారు. కాగా, పీఏసీఎస్‌లో రూ.267 యూరియా బస్తా ఇవ్వాల్సి ఉండగా రూ. 280కి అమ్ముతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. పీఏసీఎస్‌లో ప్రైవేట్ కంటే తక్కువ ఉండటంతో గ్రామాల్లో, తండాల్లో ఉండే పురుగు మందుల దుకాణదారులకు కోరిన సంఖ్యలో యూరియా బస్తాలు అమ్ముతున్నారని, అసలు రైతులకు రెండు బస్తాలే ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

పైసలు తీసుకొని బస్తాలు ఇవ్వలేదు

నాకు పెద్దనాగారం రెవెన్యూ పరిధిలో వ్యవసాయ భూమి ఉంది. నా భూమితోపాటు కొంత భూమి కౌలుకు తీసుకుని మిర్చి, వరి పంట వేశాను. 20 బస్తాలకు నా దగ్గర రూ.280 చొప్పున చిట్టీ ఇచ్చి ఏవో వినయ్‌కుమార్ తనిఖీకి రావడంతో బస్తాలు ఇవ్వకుండా, పైసలు కూడా ఇవ్వకుండా చిట్టీ తీసుకున్నారు. యూరియా బస్తాలు ఇవ్వాలని అడిగితే తర్వాత ఇస్తామంటున్నారు.
– భూక్య సోమ్లు, సోమ్లతండా

ఫార్మసిస్ట్‌పై డీఎంహెచ్‌వో ఆగ్రహం

నెల్లికుదురు, జనవరి 25: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గుండాల మురళీధర్ తనిఖీ చేశారు. పీహెచ్‌సీని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు శుక్రవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఒక్క రికార్డు కూడా సరిగా లేకపోవడం, ఫార్మసిస్ట్ మండుల స్టాక్ రిజిష్టర్ వివరాలు ఇవ్వకపోవడంపై ఆగ్రహించారు. దీని పై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. డీఎంహెచ్‌వో తనిఖీ చేసి రికార్డులు చూపలేక పోయిన ఫార్మసిస్ట్‌పై ఆగ్రహించారు. ఆస్పత్రి రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల మెడికల్ ఆఫీసర్ శారద, ఫార్మసిస్ట్ సోములు, వైద్య సిబ్బంది మగ్దుల్ పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో మురళీధర్

నాలుగు గేదెలు చోరీ

మహబూబాబాద్ రూరల్: మండలంలో నాలుగు గేదెలు చోరీకి గురయ్యాయి. రూరల్ ఎస్సై దీపికారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్త రెడ్యాలలో గంగారపు నాగేశ్వరరావు ఈ నెల 21న తన పొలం వద్ద మూడు గేదెలను కట్టేసి ఇంటికి వచ్చాడు. సాయంత్రం గేదెలు లేవు. కంబాలపల్లికి చెందిన పన్నాగ ఝాన్సీ ఇంటి వద్ద కట్టేసిన గేదెను ఎవరో చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదయ్యాయి.

తొర్రూరు: పట్టణంలో జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ

డోర్నకల్: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

గంగారం: ర్యాలీలో తహసీల్దార్, ఎంపీడీవో

ఘనంగా ఓటరు దినోత్సవం

నమస్తే నెట్‌వర్క్: జాతీయ ఓటరు దినోత్సవం శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగింది. కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో ఓటర్ దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులతో ఓటు హక్కు వినియోగించుకుంటామని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ ఎపిక్ కార్డ్స్‌ను పంపిణీ చేశారు. అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మచారి పాల్గొన్నారు. తొర్రూరు పట్టణంలో తహసీల్దార్ జీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ నిర్వహించారు. మరిపెడలో తహసీల్దార్ డీ సైదులు ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీని ఆర్‌డీవో గణేశ్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక విశ్రాంతి భవనం ఎదురుగా జాతీయ రాహదారిపై మానవహారం ఏర్పాటు చేశారు. ముగ్గుల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. డోర్నకల్ నియోజకవర్గ వ్యాప్తంగా క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, మెమెంటోలు అందజేశారు. ఎంఈవో అనితాదేవి, ఆర్.శరత్‌చంద్రగౌడ్, ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్‌రావు, లింగాల మహేశ్, రామచంద్రయ్య, కేదారి, హరి, రవి, కవిత, రాధిక, మంజు భార్గవి, స్వప్న పాల్గొన్నారు. కాగా, ఉత్తమ బీఎల్‌వోగా అబ్బాయిపాలెంకు చెందిన అంగన్‌వాడీ టీచర్ బెస్త సంపూర్ణ శనివారం 15వ జాతీయ ఓటర్స్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అవార్డు అందుకున్నారు. గూడూరు మండల కేంద్రంలో తహసీల్దార్ శ్వేత విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. డోర్నకల్‌లో మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, తహసీల్దార్ కృష్ణవేణి ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ నుంచి గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. డీటీ వీరన్న, ఆర్ఐ యాసిన్ పాషా, జూనియర్ అసిస్టెంట్ సంపత్ పాల్గొన్నారు. గంగారంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో సత్యనారాయణ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఉపాధ్యాయులు కాంతారావు, రమేశ్, కేజీబీవీ ఎస్ఓ సుజాత పాల్గొన్నారు. కురవి మండల కేంద్రంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. ఎంపీడీవో వీరబాబు, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎస్సై గంధ్రాతి సతీష్, డీటీ గణేశ్, ఆర్ఐ రవికుమార్ పాల్గొన్నారు. నర్సింహులపేట మండల కేంద్రంలో ర్యాలీ తీసి, సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ నాగరాజు డిప్యూటీ తహసీల్దార్ సంజీవ, ఎంపీవో రామ్మోహన్‌రావు, ఎంపీవో యాకన్న, ఆర్ఐ అఖిల్ పాల్గొన్నారు. పెద్దవంగర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులను అందజేశారు. సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు. ఎంఈవో బి.శ్రీనివాస్, ఆర్ఐ లక్ష్మర్ పాల్గొన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కె.రాజు, డిప్యూటీ తహసీల్దార్ తరంగిణి, శేఖర్ పాల్గొన్నారు. ఇనుగుర్తి జిల్లా పరిషత్ పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకులం విద్యార్థులతో రెవెన్యూ సిబ్బంది ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. డీటీ ఆకుల రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో తహసీల్దార్ రామాదేవి, ఎస్సై కుశకుమార్ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. దంతాలపల్లి జడ్పీ స్కూల్‌లో ప్రతిజ్ఞ చేయించారు. డీటీ శ్రీలత పాల్గొన్నారు. బయ్యారంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, గాంధీ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. తహసీల్దార్ విజయ, ఆర్ఐ నారాయణ, టీచర్ రవీందర్ పాల్గొన్నారు.

పెద్దవంగర: సీనియర్ సిటిజన్స్‌ను సన్మానిస్తున్న అధికారులు

బయ్యారం: ఓటరు దినోత్సవ ర్యాలీలో తహసీల్దార్ విజయ

మరిపెడ : కొత్తగా ఓటర్లను సన్మానిస్తున్న ఆర్‌డీవో గణేశ్, తహసీల్దార్

కురవి: గుడిసెంటర్‌లో ర్యాలీ తీస్తున్న అధికారులు

కొత్తగూడ: విద్యార్థులతో తహసీల్దార్, ఎస్సై ప్రతిజ్ఞ

నెల్లికుదురు: ర్యాలీలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజు

27 నుంచి మిర్చి కొనుగోళ్లు

కేసముద్రం, జనవరి 25: ఈనెల 27వ తేదీ నుంచి మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లు చేపడుతున్నట్లు మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి తెలిపారు. శనివారం మార్కెట్ కార్యాలయంలో వ్యాపారులు, రైతులతో సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ తేమ శాతం తక్కువగా ఉన్న, నాణ్యమైన మిర్చిని విక్రయానికి తీసుకవచ్చి గరిష్ట ధర పొందాలని సూచించారు. రైతులు బొబ్బాల యాకుబ్ రెడ్డి, గంట దామోదర్‌రెడ్డి, సంకపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వ్యాపారులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరాంచంద్రన్ కుమార్, బాబుజీ, సమ్మయ్య, శ్రీరాం కిరణ్, కార్యదర్శి రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

విద్యార్థులకు స్నాక్స్ అందజేత

స్నాక్స్ అందిస్తున్న క్షేత్రారెడ్డి

దంతాలపల్లి, జనవరి 25: మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు. దంతాలపల్లికి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాయిని రఘునందన్ రెడ్డి ఇటీవల మృతిచెందాడు. ఆయన జ్ఞాపకార్థం మనమరాలు నాయిని క్షేత్రారెడ్డి శనివారం విద్యార్థులకు స్నాక్స్, కేక్, స్వీట్లు అందజేశారు. పాఠశాల హెచ్ఎం మధుసూదన్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల తలుపులు, కిటికీలు చోరీ

కురవి, జనవరి 25: మండల కేంద్ర శివారు తుల్సాతండా ప్రాథమిక పాఠశాలలో చెక్క తలుపులు, కిటికీలు, దర్వాజలు శనివారం చోరీకి గురయ్యాయి. పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో కొన్నేళ్ల క్రితం మూసివేశారు. కొత్తగా గ్రామ పంచాయతీగా ఏర్పడిన తర్వాత పాఠశాలను పంచాయతీ కార్యాలయంగా ఉపయోగించారు. నూతన భవనం నిర్మించాక పాఠశాల భవనం నిరుపయోగంగా మారింది. గుర్తుతెలియని వ్యక్తులు సామగ్రి ఎత్తుకెళ్లారు. పంచాయతీ కార్యదర్శి ఖదీర్ కురవి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఎంఈవో బాలాజీని వివరణ కోరగా డీఈవోకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి


వెన్నెల (ఫైల్)

ఇనుగుర్తి, జనవరి 25: భర్త కొట్టాడని క్షణికావేశంలో పురుగుల మందు తాగిన మహిళ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందిన ఘటన మండలంలో జరిగింది. కేసముద్రం ఏఎస్సై కృష్ణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాముతండా జీపీ రూప్లాతండాకు చెందిన నూనావత్ వెన్నెల (25) ఈనెల 2న తన కుమారుడు సెల్‌ఫోన్‌లో ఆటలాడుతూ కిందపడేయగా సెల్‌ఫోన్ పగిలింది. దీంతో ఆమె కుమారుడిని కొట్టగా భర్త నరేష్ ఆమెను కొట్టాడు. దీంతో ఆమె ఈనెల 2న గడ్డి మందుతాగింది. వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. తల్లి భూక్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ద